neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 01 శుక్రవారం, మే 2026 సంపుటి : 15 సంచిక :357 పేజీలు 12 వెల : 5/-


## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల



పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎస్ఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు.. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా స్జబెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.



## పిల్లల దత్తతలో జాగ్రత్తలు తీసుకోవాలి

2 లో

- మంత్రి సీతక్క సూచన




## త్వరలో ట్రైబల్ వర్సిటీ క్యాంపస్ నిర్మాణం...

- రూ.7,823 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు
- ప్రధాని పర్యటనపై కిషన్ రెడ్డి వెల్లడి

### ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై రాజ్‌నాథ్ సింగ్

# కీలక వ్యాఖ్యలు...

- ఆపరేషన్ సిందూర్ నిలిపివేత భారత్ సొంత నిర్ణయమని వెల్లడి
- అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామన్న రాజ్‌నాథ్ సింగ్
- ఆపరేషన్ నిలిపివేయడం వెనుక వ్యూహం ఉందన్న కేంద్రమంత్రి



“ఆపరేషన్ సిందూర్ నిలిపివేతపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను భారత్ తన సొంత నిర్ణయం మేరకే నిలిపివేసిందని ఆయన అన్నారు. కానీ అవసరమైతే సుదీర్ఘ యుద్ధానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఏఎన్ఐ నిర్వహించిన నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 2.0లో ఆయన మాట్లాడారు.”



## తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పదవీ విరమణ

- 32 ఏళ్లపాటు పోలీసు అధికారిగా సేవలందించిన శివధర్ రెడ్డి
- పోలీస్ అకాడమీలోని పరేడ్ గ్రౌండ్ లో గౌరవ వందనం
- సామాన్యులకు పోలీసులను దగ్గర చేయడంలో ఎంతో సాధించామన్న శివధర్ రెడ్డి

తెలంగాణ పోలీస్ శాఖలో మరో చిరస్మరణీయ అధ్యాయం ముగిసింది. సుమారు 32 ఏళ్ల పాటు నిష్కళంకమైన సేవలు అందించిన డీజీపీ బి.శివధర్ రెడ్డి నేడు పదవీ విరమణ చేశారు.

## కవిత పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన

- ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం
- టిఆర్ఎస్ రాసిపెట్టి ఉందంటూ కవిత పోస్ట్

హైదరాబాద్,ఏప్రిల్30( నీలగిరి వార్త



’తెలంగాణ రక్షణ సేన’ పేరును కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. ఆమె పెట్టుకున్న పేర్ల ఆధారంగా ఈ పేరును ఖరారు చేసింది. దీనిపై కవిత హర్షం వ్యక్తం చేశారు. ‘ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం.

## బెంగాల్లో విజయం ముమ్మాటికీ టిఎంసిదే

- కేంద్రం అధికార దుర్వినియోగం చేసినా ప్రజలు మావెంటే
- వీడియో సందేశం విడుదల చేసిన మమతా బెనర్జీ

కోల్‌కతా,ఏప్రిల్30 నీలగిరి వార్త



: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్య మంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు.


# ఈ తరానికి ఆదర్శనీయుడు పుచ్చలపల్లి సుందరయ్య

### -నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపిన కమ్యూనిస్టు గాంధీ

### -నేడు ఆయన జయంతి

నీలగిరి వార్త

పుచ్చలపల్లి సుందరయ్య ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును “కామ్రేడ్ పి.ఎస్.” అని పిలిచేవారు. ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ–ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం – దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు. పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్యకుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఇతనికు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఇతనిని “కమ్యూనిస్టు గాంధీ” అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు. తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు. 1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు.




## కుప్పం విమానాశ్రయానికి తొలగిని అడ్డంకులు

### భూసేకరణపై పిటిషన్లు కొట్టివేసిన సుప్రీం

న్యూఢిల్లీ,ఏప్రిల్30( నీలగిరి వార్త

చిత్తూరు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కుప్పం విమానాశ్రయ ప్రాజెక్టుకు పెద్ద ఊరట లభించింది. భూసేకరణపై కొనసాగుతున్న న్యాయపరమైన వివాదాలకు ముగింపు పలుకుతూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కుప్పం విమానాశ్రయం కోసం చేపట్టిన భూసేకరణను సవాల్ చేస్తూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ముందుగా ఏపీ హై కోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టు కోసం సుమారు 150 ఎకరాల భూమిని సేకరించేందుకు చిత్తూరు జిల్లా కలెక్టర్ జారీ చేసిన నాలుగు నోటిఫికేషన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చింది. భూమి అనుకూలతపై సరైన ఆధారాలు లేవంటూ చక్రపాణి రెడ్డి, ఇతరులు చేసిన వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ కేసుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇతర అనుబంధ పిటిషన్లు కూడా ముగిసినట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఉన్న న్యాయపరమైన అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. ఈ తీర్పుతో కుప్పం విమానాశ్రయ పనులు త్వరలోనే వేగవంతం కానున్నాయి. ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల పెరుగుదల వంటి అంశాలకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. కుప్పం విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ, సమీప ప్రాంతాల ఆర్థిక వృద్ధి, టూరిజం అభివృద్ధి వంటి ప్రయోజనాలు కలగనున్నాయి.



# నేరాల నియంత్రణకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం





## సీసీ కెమెరాలు కీలకం: సీఐ దేవయ్య

### కాటన్ సెర్చ్, నకిలీ విత్తనాలపై హెచ్చరికలు

### ట్రాఫిక్, యువతపై ప్రత్యేక సూచనలు

**నీలగిరి వార్త;తాండూర్**

నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, అందుకోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య తెలిపారు. గురువారం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అచలాపూర్ గ్రామంలో కాటన్ సెర్చ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ దేవయ్య మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. ప్రధాన కూడళ్లతో పాటు ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో ఇవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడితే పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, అలాంటి సందర్భాల్లో ప్రభుత్వ రుణ సౌకర్యాలు కూడా అందకపోవచ్చని హెచ్చ రించారు. గ్రామంలో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమాలపై కూడా అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ద్విచక్ర వాహ నాలపై ముగ్గురిగా ప్రయాణించవద్దని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడప కూడదని, రోజువారీ తనిఖీలు కొనసా గుతున్నాయని తెలిపారు. గ్రామంలో అసాంఘిక శక్తులకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. వేసవి కాలంలో ఇంటి బయట నిద్రించే సమయంలో విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. యువత ఆన్లైన్ గేమ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు సాధించాలని సీఐ సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా తనిఖీల సమయంలో పట్టుబడిన వాహనాలకు జరిమానాలు విధించారు. కార్యక్రమంలో తాండూర్ ఎస్సై ప్రసాద్ రావు, కన్నెపల్లి ఎస్సై భాస్కర్ రావు, మాదారం ఎస్ఐ సౌజన్య, భీమిని ఎస్సై కోటేశ్వర్, పోలీస్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, నరేందర్,తిరుపతి,రేఖా, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**నీలగిరి వార్త**

నాగర్ కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కేశవ్ పాటిల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి సైతం హాజరు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు జిల్లా అభివృద్ధికి కలిసి పనిచేయాలని ఆకాంక్ష కలెక్టర్‌కు శుభాభినందనలు తెలిపిన నాయకులు



# నూతన దారి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు

**నీలగిరి వార్త,గోదావరిఖని:**

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి మనాలి ఠాకూర్ ఈరోజు అంతర్గం మండలం పరిధిలోని నూతన దారి మైసమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి, రామగుండం నియోజకవర్గ ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పెండ్యాల మహేష్, ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# అడ్మిషన్ చేస్తేనే ఉద్యోగం.

## ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు టీచర్లకు అడ్మిషన్ల టార్గెట్.

### అడ్మిషన్ల కోసం వీధి వీధి తిరుగుతున్న ప్రైవేటు టీచర్లు.

**నీలగిరి వార్త గోదావరిఖని :**

గోదావరిఖనిలోని కొందరు ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు ఈ విద్యా సంవత్సరము అడ్మిషన్ చేస్తేనే మీ ఉద్యోగం గ్యారెంటీ లేదా ఇంటికి వెళ్లాల్సింది అంటూ ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు ప్రైవేట్ టీచర్లకు టార్గెట్ ఇచ్చారు. ప్రైవేట్ టీచర్లు ఎవరు ఎక్కువ అడ్మిషన్ చేస్తే వారికి ఉద్యోగంతో పాటు మంచి జీతం ఇస్తామంటూ టీచర్లకు ప్రైవేట్ పాఠశాల యజమానియాలు హామీ ఇస్తున్నారు.

**ప్రైవేట్ టీచర్లకు అడ్మిషన్ల టార్గెట్**

గోదావరిఖనిలోని ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు పాఠశాలలో విద్యను అందిస్తున్న టీచర్లకు ఈ విద్యా సంవత్సరము అడ్మిషన్ల టార్గెట్ కేటాయించి వారిని వీధి వీధినా తిప్పుతూ మానసిక సంక్షోభాన్ని గురి చేస్తున్నారని కొందరు ప్రైవేటు టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాల టీచర్లు చేసేది ఏమీ లేక టీచర్లు అడ్మిషన్ల కొరకు రోడ్డుమీదికి ఎక్కి ప్రతి ఇంటికి తిరుగుతూ మా పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు, క్రమశిక్షణ, కళాశాలలో విశాలమైన గదులు, కంప్యూటర్ సౌకర్యం ఉందంటూ పిల్లలను అడ్మిషన్ కొరకు ప్రైవేటు పాఠశాల టీచర్లు గోదావరిఖని ప్రాంతం మొత్తం తిరుగుతున్నారు.

**ప్రైవేట్ పాఠశాల టీచర్ల కష్టాలు.**

గోదావరిఖని ప్రాంతంలో ప్రైవేట్ టీచర్లు చాలీచాలని జీతాలతో ఉదయం నుండి సాయంత్రం వరకు తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ నిల్చోనే ఉండాలి, టీచర్లకు తరగతి గదిలో కూర్చోవడానికి వీల్లేకుండానే విద్యార్థులకు నిల్చోని విద్యా బోధన అందించాలని యజమాన్యాలు ఉక్కం జారీ చేశాయి. ప్రైవేట్ టీచర్లు ఉదయం నుండి సాయంత్రం వరకు తరగతి గదిలో నిల్చోనే విద్యా బోధన అందించాలి. ప్రైవేట్ స్కూల్లో ప్రతి సంవత్సరము అడ్మిషన్ చేసినా కూడా చాలీచాలని జీతాలు ఇస్తున్నారని ప్రవేట్ టీచర్లు మనోవేదన గురి అవుతున్నారు.

**సెలవు దినాల్లో కూడా పని చేయాలి.**

ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు మన పాఠశాలకు పట్టణంలో మంచి పేరు, గుర్తింపు రావాలంటే ప్రైవేట్ పాఠశాల టీచర్లు తప్పనిసరిగా సెలవు దినాల్లో కూడా విధులు నిర్వహించాలని వారిపై ఒత్తిడి తీసుకొస్తున్నారని, అంతేకాకుండా పరీక్షల సమయంలో ప్రతిరోజు రాత్రి వరకు ఉండాల్సిన అవసరం ఏర్పడుతుందని టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ టీచర్లు ప్రతి సంవత్సరము అడ్మిషన్లతో పాటు పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చినా కూడా మా జీతాల్లో ఎలాంటి పెరుగుదల లేదంటూ,



ఉద్యోగ భద్రత లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రైవేట్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని అధికారులను వేడుకుంటున్నారు.

# పదవ తరగతి 2026 ఫలితాలలో చొప్పదండి నియోజకవర్గం లోనే టాప్ మార్కులతో





## అక్షర హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం:

**రామడుగునీలగిరి వార్త:**

బుధవారం ప్రకటించిన పదవ తరగతి -2026 ఫలితాలలో అక్షర హై స్కూల్ ఇ/మీ గుండి-గోపాలరావుపేట విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. కొలిపాక మధుమిత 589 మార్కులు ఎగుర్ల హర్షిని 586 మార్కులు శ్రీరామోజు శ్రీజ 581 మార్కులు మ్యాడరపు నీతువచన్ 574 మార్కులు సాధించారు. మొత్తం 105 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 100% వంద శాతం ఉత్తీర్ణత సాధించారని కరస్పాండెంట్ మినుకుల మునీందర్ తెలిపారు. వీరిలో 550 పైన 24 మంది విద్యార్థులు 500 పైన 69 విద్యార్థులు మార్కులు సాధించారు. 589 మార్కులు చొప్పదండి నియోజకవర్గ స్థాయిలోనే టాప్ మార్కులు అని అవి సాధించిన కొలిపాక మధుమిత ను కరస్పాండెంట్ మినుకుల మునీందర్ డైరెక్టర్ మినుకుల రాధ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు అభినందించారు. ఇంతటి ఘనవిజయం సాధించడానికి కృషి చేసిన విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి మేనేజిమెంట్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన వెలిచాల సరస్వతి:

**రామడుగునీలగిరి వార్త:**

రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. నిట్టు సంజన 568 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలవగా అన్నామల శృతి 565 నెల్లి ఐశ్వర్య 559 మొగుళ్ల పూజిత 559 పెరుమాండ్ల భువనచందన 557 బొల్లబత్తిని అక్షిత్ 551 మార్కులు సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు పేర్కొన్నారు. 26 మంది విద్యార్థుల్లో 20 మంది 500ల మార్కులకు పైగా మార్కులు సాధించారని తమ స్కూల్ విద్యార్థులు ఏటా పదో తరగతి ఫలితాల్లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత పొందినట్లు వివరించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.



# అరుదైన నియోనాటల్ ఓవేరియన్ సిస్టుకు యశోద హాస్పిటల్ నందు శస్త్రచికిత్స

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

అరుదైన నియోనాటల్ ఓవేరియన్ సిస్టుకు యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్ పేట నందు శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పిటల్ నియోనాటల్ సర్జరీ వైద్యులు డాక్టర్ విక్రమ్ దంతోరి మరియు డాక్టర్ ప్రశాంత్ బాబు తెలిపారు. గురువారం నాడు సూర్యాపేట పట్టణం లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శిశువు గర్భంలో ఉండగా స్కానింగ్ పరీక్ష చేసినప్పుడు శిశువు కడుపులో 6 సెం.మీ. గడ్డ ఉందని తేలిందని, అప్పుడు ఆ శిశువు యొక్క తల్లిదండ్రులు యశోద హాస్పిటల్ వైద్యుల్ని సంప్రదించగా, డెలివరీ తర్వాత వచ్చి హాస్పిటల్ లో కలవాలని చెప్పారు. డెలివరీ కూడా అన్ని సౌకర్యాలు ఉన్న ఆస్పత్రిలోనే జరగాలని సూచించారు. ఆ విధంగా గర్భిణీ స్త్రీ డెలివరీ అయిన తర్వాత యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మలక్ పేటకు వచ్చి వైద్యులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా యశోద హాస్పిటల్ వైద్యులు శిశువుకు స్కానింగ్ చేయగా శిశువు యొక్క గర్భసంచిలో ఆరు సెంటీమీటర్ల కణతి ఉన్నట్టు గుర్తించారు. సాధారణంగా 5 సెంటీమీటర్లు ఉంటే ఎటువంటి ప్రమాదం ఉండదు. కానీ ఆరు సెంటీమీటర్ల కణతి ఉండడంతో డాక్టర్లు శిశువుకి ఎటువంటి హాని జరగకుండా శస్త్ర చికిత్స చేయాలని నిర్ణయం తీసుకున్నారు. శిశువు యొక్క గర్భసంచిని తీసేయకుండానే గర్భంలో ఉన్న కణతిని తొలగించడానికి అత్యాధునిక లాపరోటమి ఒవేరియన్ సిస్టు మార్సుపియలైజేషన్ విజయవంతంగా చేశారు. శిశువుకు గర్భసంచి పోవడం వల్ల భవిష్యత్తులో పిల్లలు పుట్టే అవకాశం ఉండదు కాబట్టి గర్భసంచి అలాగే ఉంచి కేవలం ఆ కణతిని మాత్రమే తొలగించడం జరిగిందని హాస్పిటల్ వైద్యులు తెలిపారు. హాస్పిటల్ లో రెండు రోజులు అబ్జర్వేషన్ వచ్చిన తర్వాత నవజాత శిశువు పరిస్థితి బాగుందని నిర్ణయించుకొని డిశ్చార్జ్ చేయడం జరిగింది. ప్రస్తుతం నెల రోజుల తర్వాత కూడా శిశువు ఆరోగ్యంగా ఉందని యశోద హాస్పిటల్ వైద్యులు




తెలిపారు. యశోద హాస్పిటల్ లో అత్యధిక వైద్య పరికరాలతో నవజాత శిశువులకు వైద్యం అందిస్తున్నట్లు ఈ సందర్భంగా డాక్టర్లు తెలిపారు: మక్ పేట యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అధునాతన నియోనాటల్ సేవలు, నిపుణుల సమన్వయం స్పష్టమవుతున్నాయని యాజమాన్యం తెలిపింది. క్లిష్టమైన నియోనాటల్ కేసులను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించే సామర్థ్యం తమ ఆసుపత్రి ఉందని ఆధునిక సదుపాయాలు , అనుభవం గల వైద్య బృందం ఈ విజయానికి కారణమని తెలిపింది. డైరెక్టర్ గోరుగంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ అత్యాదునిక సాంకేతికతో నియోనాటల్ , పీడియాట్రిక్ శస్త్ర చికిత్స లు విజయవంతంగా నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి క్లిష్ట కేసులకు ఉత్తమ వైద్యం అందజేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ వొ వాసు కిరణ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## ఎస్ పి ఆర్ సెమీ రెసిడెన్షియల్ విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండలో ఎస్పీఆర్ సెమీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ 591 మార్కులు సాధించి దేవరకొండ డివిజన్ స్థాయిలో ప్రథమ, జిల్లాలో రెండవ స్థానం సాధించాడు. ఎమ్మెల్యే బాలునాయక్ అబ్దుల్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేవరకొండ డివిజన్ లో ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పందిరి సచిన్ (587), కుంచకూరి శాన్వి(587), మారం విశ్రుత(587), ఏమిరెడ్డి నాగశ్రీ(582), షేక్ జుహేబ్ (570) మార్కులు సాధించి చక్కటి ప్రతిభ కనబరిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ పొట్టుముత్తు మహేశ్వర్, పాఠశాల డైరెక్టర్ వాస శ్రవణ్ కుమార్, చెన్నూరి లింగం, వైస్ ప్రిన్సిపల్ ఆకారం అరుణ, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించిన మంత్రి కోమటి రెడ్డి





**దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది**

**అదే రేపటి తరం తలరాతను మారుస్తుంది**

**విద్యతోనే సమాజం ఎదుగుతుంది**

**విద్యార్థుల భవిష్యత్ బలపడే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది**

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా 100 ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తూ విద్యాహబ్బుగా తెలంగాణను మారుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నలగొండ జిల్లా ప్రజల కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని రోడ్లో భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.దేవరకొండ నియోజకవర్గంలోని కొండల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ గ్రామ రైతు వేదిక వద్ద 20 ఎకరాల్లో 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలుశాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాసన మండలి సభ్యులు గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తో కలిసి గురువారం తో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు మా ప్రభుత్వం విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం అన్న నమ్మకంతో, రాష్ట్రంలోని విద్యావ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తోంది. దేవరకొండలో నిర్మిస్తున్న ఈ స్కూల్ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా, ఒక గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని అన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో, దేవరకొండలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా ముందుకు తీసుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి తో కలిసి ప్రారంభం చేసుకుందాం అని అన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు క్యాంపస్‌లోనే ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం.విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, క్రీడా కార్యక్రమాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని ఈ సమగ్ర ఇంటిగ్రేటెడ్ స్కూల్ మోడల్ తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం.
పనులు వేగంగా సాగేందుకు ప్రతి 15 రోజులకు నిధులు విడుదల చేస్తున్నాం అని మంత్రి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే డైట్ చార్జీలను 40%, కాస్మెటిక్ చార్జీలను 200% పెంచి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకున్నాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు తెలుసుకునే విధానాన్ని అమలు చేస్తున్నాం.గ్రామీణ రహదారి సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని, అలాగే స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఇది ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడం వల్ల రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.దేవరకొండలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకలుగా చేయాలని మంత్రి ని కోరారు.దేవరకొండలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు అన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతంగానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది. కొండమల్లేపల్లి గ్రామంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో 80. 00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి రామ్మోహన్,మన్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు నాయిని జమున మాధవరెడ్డి, దొంతం అలివేలు సంజీవరెడ్డి, ఆర్డీవో రమణా రెడ్డి ,డీఈవో,కోల్ ముంతల్ పహాడ్ గ్రామ సరస్వతి రవినాయక్ ,సర్పంచ్ యుగేందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మెగా ఇంజనీరింగ్ సంస్థ లక్ష్మారెడ్డి, ఎస్సీ ఎస్ ఈ డబ్లు ఐటిసి నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మండల పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డి మృతి బాధాకరం

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి: ఏప్రిల్ 30**

నడిగూడెం గ్రామానికి చెందిన కొప్పుల నాగిరెడ్డి అకాల మరణం చెందటం చాలా బాధాకరమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మృతిని నివాసం వద్ద ఆయన పార్థేవ దేహం పై పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,నాయకులు గుండు విజయరామారావు, యలక రామిరెడ్డి,రణబోతు శ్రీనివాస్ రెడ్డి,మీర్జా షేంషేర్ బేగ్,రణబోతు అప్పరెడ్డి, శ్రీరాముల శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇదంపల్లి జడ్పీహెచ్ఎస్ లో 100% ఉత్తీర్ణత

**దేవరకొండ నీలగిరి వార్త**





దేవరకొండ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇదంపల్లి విద్యార్థులు 21 మందికి గాను 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం జరిగింది. తద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అందరు కూడా చాలా సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. గ్రామానికి సంబంధించి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్బర్ కోరారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.రానున్న కాలంలో కూడా ఇలాంటి ఫలితాలను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యధిక మార్కులు సాధించిన జే. అక్షిత మరియు ఎస్. శివప్రసాద్లను ప్రత్యేకంగా అభినందించారు.

# సమైక్య పోరాటంతో కార్మికులు హక్కులను సాధించుకోవచ్చు

## టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

శ్రమజీవుల హక్కుల కోసం మేడే స్ఫూర్తితో మరో పోరాటానికి సమైక్యం కావాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులకు పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రైస్ మిల్లుల పరిశ్రమ ప్రాంతాల్లో గురువారం కార్మికులతో మాట్లాడిన రోషపతి మేడే ప్రాధాన్యతను వివరించారు.సరిగ్గా 140 సంవత్సరాల క్రితం 1885లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని విధానం కోసం కార్మికులు చేసిన పోరాటాన్ని ఆయన గుర్తు చేశారు.ఆ ఉద్యమంలో పలువురు ప్రాణ త్యాగాల ఫలితంగా కార్మికుల హక్కులు సాధించబడ్డాయని అన్నారు. ప్రస్తుతం కూడా కార్మికులు తమ హక్కుల కోసం రోడ్లెక్కి పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదని రోషపతి తన ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వర్గం మేల్కొనకపోతే మరింత బానిసత్వంలోకి వెళ్లే పెను ప్రమాదం ఉందని హెచ్చరించారు.గతంలో రాచరిక వ్యవస్థలలో ప్రజలను బానిసలుగా చూసేవారని,ఇష్టానుసారంగా పని చేయించుకునే పరిస్థితులు ఉండేవని తెలిపారు.ప్రజల తిరుగుబాట్ల వల్లే ప్రభుత్వాలు కార్మిక హక్కులను గుర్తించాల్సి వచ్చిందని అన్నారు.ప్రస్తుత కాలంలో మళ్లీ అలాంటి పరిస్థితులు పునరావృతమవుతున్నాయని రోషపతి విమర్శించారు.లాభాల కోసం కార్మికులకు తక్కువ వేతనాలు ఇవ్వడం,నిరసనలు వ్యక్తం చేసినప్పుడు వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. “విభజించి పాలించు”అనే విధానాన్ని అమలు చేస్తూ,ప్రస్తుత ప్రభుత్వాలు పెట్టుబడిదారీ వ్యవస్థకు మద్దతుగా వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా ఆరోపించారు.ఈ పరిస్థితుల్లో కార్మికుల ఏకత్వమే ప్రధాన శక్తి అని,ఫలితం వచ్చేంత వరకు పోరాటం కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకన్న,టి. రాములు,మేస్త్రీలు,పటేల్ గోవిందు, ముఖేష్,రాంబాబు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు కేటాయించాలి:

## అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్,వెంక గారి భూమయ్య





**నిర్మల్ నీలగిరివార్త:. ఏప్రిల్. 30**

నిర్మల్ జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డుల మంజూరు విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ - IJU) జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిచి, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తుచేశారు. క్షేత్రస్థాయిలో ఎంతో కష్టపడి పనిచేస్తున్న జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు (అక్రిడేషన్లు) ఇవ్వడంలో జాప్యం చేయడం తగదన్నారు. అలాగే, సొంత ఇల్లు లేక ఆర్థిక ఇబ్బందులతో అద్దె ఇళ్లలో నివసిస్తున్న జర్నలిస్టుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలు కేటాయించి, వారి సొంతింటి కల సాకారం చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యా రంగంలో పెరుగుతున్న భారాన్ని దృష్టిలో ఉంచుకుని, జర్నలిస్టుల పిల్లలు చదువుకునే ప్రైవేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ గారు తమ విన్నపాలను సానుకూలంగా పరిశీలించి, జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పూసల పోశెట్టి, గుమ్మల అశోక్, జల్ల మనోజ్, కార్యదర్శులు సట్ల హనుమాన్లు, రాజేశ్వర్, డి ఎస్ మధు, వరప్రసాద్, గంగారం, కల్చర్ల మరియు యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి ప్రజల ప్రశంసలు పొందిన కమిషనర్ పూర్ణచందర్

### ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమే

### మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ పదవి విరమణ

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు చేపట్టినప్పుడే ఉద్యోగ విరమణ పొందుపరుస్తారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గత 31 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో అంకితభావంతో పని చేసిన ఎందరో మన్నలు పొంది స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి గురువారం పట్టణంలోని సాయి శివ గార్డెన్ లో పదవీ విరమణ పొందుతున్న యం. పూర్ణ చందర్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని, పూర్ణ చందర్ దంపతులకు శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, దేవేందర్ నాయక్, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి,మైనార్టీ నాయకులు నజీర్ కౌన్సిలర్లు,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మునగాల మండల ప్రజలుదొంగల పట్ల అప్రమత్త గా ఉండాలి

### ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 30**

మునగాల:వేసవిలో దొంగతనాలు పెరిగే అవకాశం ఉన్నందున మునగాల మండల రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ రైతులకు, ప్రజలకు సూచించారు. గురువారం ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. పొలాల వద్ద మోటార్లు, వైర్లు, పశువుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. పిల్లలు ఈత కోసం బావులు, కాలువల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు కనిపెట్టుకోవాలని కోరారు. అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు.



# డిజిటల్ జనగణనకు ములుగు జిల్లా సిద్ధం





### జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.

**నీలగిరివార్త: ములుగు ప్రతినిధి :**

జిల్లాలో జన గణనను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరెట్ లో జనగణన పై కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ముఖ్యంగా స్వీయ నమోదు (Self Enumeration) ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కోరారు. జన గణన రెండు దశల్లో జరుగుతుందని, మొదటి దశ హౌస్ లిస్టింగ్ లో స్వీయ గణన ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 807 హౌస్ లిస్టింగ్ బ్లాకులు గుర్తించామని, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని వివరించారు. ఈ ప్రక్రియ కోసం 545 మంది ఎన్యుమరేటర్లు, 97 మంది సూపర్వైజర్లను (రిజర్వ్‌తో సహా) నియమించామని తెలిపారు. స్వీయ నమోదు కోసం se.census.gov.in పోర్టల్‌లో కుటుంబంలోని ఒక సభ్యుడు లాగిన్ అయి వివరాలు నమోదు చేయవచ్చని తెలిపారు. నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, ఒకసారి నమోదు చేసిన తరువాత సవరణకు అవకాశం ఉండదని సూచించారు. నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు 11 అంకెల సంఖ్య వస్తుందని, ఆ సంఖ్యను ఎన్యుమరేటర్‌కు అందజేయాలని తెలిపారు. ఏవైనా తప్పులు ఉంటే ఎన్యుమరేటర్ ద్వారా మాత్రమే సవరించుకోవచ్చని స్పష్టం చేశారు. డిజిటల్ విధానంలో జరుగుతున్న ఈ జనగణనలో డేటా గోప్యతకు పూర్తి భద్రత ఉంటుందని, స్వీయ నమోదు ద్వారా వేగవంతంగా, ఖచ్చితమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని చెప్పారు. జన గణన 2027 కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, స్వీయ నమోదు చివరి తేదీ మే 10 అని తెలిపారు. సాధారణంగా నివసించే ప్రదేశంలోనే ప్రజలు నమోదు కావాలని సూచించారు. ప్రభుత్వం, ప్రజల మధ్య మీడియా వారధిగా కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్ జి, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ జనగణన పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణ బీసీ సంక్షేమశాఖ సలహాదారుగా ఎంపికైన వి హనుమంతరావు,కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ము ఈదారావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 30**

మునగాల: తెలంగాణ బీ.సీ. సంక్షేమశాఖ సలహాదారులుగా ఎంపికైన వి.హనుమంతరావు,కు మునగాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ము ఈదారావు, పత్రికా ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు, ఈసందర్భంగా ఈధారావు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి హనుమంతరావు,కి తెలంగాణ బీ.సీ.సంక్షేమశాఖ సలహాదారులుగా కెబినెట్ హోదా కల్పిస్తూ ఈపదవి ఇవ్వడం చాలా మంచి శుభపరిణామం అని అన్నారు,



# ప్రభుత్వ పథకాలు పొందడానికి ఉద్యమ్, రిజిస్ట్రేషన్ ద్వారా శాశ్వత గుర్తింపు.

### ఉద్యమ్ రిజిస్ట్రేషన్'పై అవగాహన సదస్సు..

**జమ్మికుంట, నీలగిరివార్త: ఏప్రిల్ 30..**

మెప్మా ఆధ్వర్యంలో జమ్మికుంట లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో గురువారం 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఆధ్వర్యంలో టీఎల్ఎఫ్, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కరీంనగర్ పిడి స్వరూప రాణి, మున్సిపల్ చైర్ పర్సన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, వ్యాపార సంస్థల పెట్టుబడి, వార్షిక టర్నోవర్‌ను ప్రాతిపదికగా తీసుకుని వాటిని వర్గీకరిస్తూ, వ్యాపార లావాదేవీలను సులభతరం చేసేందుకు ప్రభుత్వ పథకాలు పొందడానికి ప్రతి యంఎస్ఎంఈ, ఉద్యమ్, రిజిస్ట్రేషన్ ద్వారా శాశ్వత గుర్తింపు పొందాలని వారు సూచించారు. ఈ రిజిస్ట్రేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి, చిరు వ్యాపారులు దీనిని వినియోగించుకోవాలని కోరారు. వ్యాపార రంగంలో పారదర్శకత, ప్రభుత్వ చేయూత అందాలంటే ప్రతి చిన్న, మధ్య తరహా పరిశ్రమ తప్పనిసరిగా ఉద్యమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ?ఈ శిక్షణ కార్యక్రమంలో డీఎంసీ శ్రీవాణి, డీపీఎం సతీష్, ఇంచార్జి టి.ఏం.సి. మల్లీశ్వరి, సీఎల్ఆర్పీలు మంజుల, జ్యోతి, ఆర్పీలు, ఓబీలు పలువురు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో పెరిగిన 'టావర్' సర్జరీలు

## గతేడాదితో పోలిస్తే 34 శాతం వృద్ధి.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త:**

?నగరంలో తక్కువ కోతతో చేసే అధునాతన గుండె శస్త్రచికిత్సలు గతేడాదితో పోలిస్తే 34 శాతం పెరిగాయి. ముఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వారిలో గుండె ప్రధాన కవాటం ఇరుకుగా మారే అయోర్టిక్ స్టెనోసిస్ సమస్యకు ట్రాన్స్‌క్యాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (టావర్) చికిత్స విధానం ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఏటా 350 నుంచి 400 వరకు టావర్ సర్జరీలు జరుగుతున్నాయి. ఆయాసం, అలసట, ఛాతీలో అసౌకర్యం వంటి లక్షణాలను వృద్ధాప్య సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయరాదని ఏఐజీ హాస్పిటల్స్ కార్డియాక్ క్యాత్ ల్యాబ్ డైరెక్టర్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అనుజ్ కపాడియా, క్యాత్ ల్యాబ్ కో-డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ స్వరూప్ భరడి సూచించారు. ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్య బృందాల కృషితో గతంలో శస్త్రచికిత్సకు అత్యంత ప్రమాదకరంగా భావించిన రోగులకు సైతం ఇప్పుడు టావర్ విధానం ద్వారా సురక్షితంగా వైద్యం అందిస్తున్నామని, తద్వారా రోగులు త్వరగా కోలుకుంటున్నారని వారు వివరించారు.



# పదవ తరగతి ఫలితాలలో 600కు 596 మార్కులు సాధించిన చంద్రహాస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాశేరిలింగం పల్లి మండలంమదీనాగూడనారాయణ స్కూల్ విద్యార్థి.గతంలో మోమిన్పేట, మార్పల్లి, బంటారం మరియు పెద్దేముల్ మండల తహశీల్దార్ గా వికారాబాద్ ఆర్డివో కార్యాలయంలో డిఎవో గానిధులు నిర్వహించిన ప్రేమ్ కుమార్ కువరుడు మన్నే చంద్రహాస్ పదో తరగతి ఫలితాల్లో అద్భుతమైన విజయం సాధించాడు.మొత్తం 600కి 596 మార్కులు సాధించి, తల్లిదండ్రుల కలను నిజం చేసాడు..596 మార్కులు. పాఠశాలలోనే కాదు, ఇంట్లోనూచంద్రహాస్ అత్యంత నిబద్ధతతో చదువుతాడు . రోజుకి కనీసం 6 నుంచి 8 గంటలపాటు సమయం కేటాయించేవాడు . ప్రతి సబ్జెక్ట్కి ప్రత్యేకంగా నోట్స్ సిద్ధం చేసుకోవడం, రోజువారీ రివిజన్ చేయడంతో ఈ విజయం సాదించాడు..చంద్రహాస్ విద్యాభ్యాసం వికారాబాద్ సాకేత్ నగర్ లోనికృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో విద్యాబ్యాసం మొదలు పెట్టాడు.



# 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి ప్రణాళిక యాక్షన్ ప్లాన్ ను విజయవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

గురువారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల ఎం పి డి ఓ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ పరిదిలో ఉన్న అధికారులు మున్సిపల్ పరిదిలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులను నియమించాలనీ , మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రోగ్రాం విజయవంతం అవుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు రైతు భరోసా, ఇందిర ఇండ్లు, మహాలక్ష్మి, ,ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అన్నింటి పై ఆయా అధికారులు సభ లో వివరించాలని, సభ నిర్వహణకు ప్రోటోకాల్ ప్రకారం అతిదులను ఆహ్వానించాలని, వంద శాతం అమలు చేయాలనీ, పట్టణ సభ నిర్వహణలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ సూచించారు. పట్టణ సమస్యలను గుర్తించి ఆయా శాఖ ల అధికారులు వివరిస్తారని, తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,డి ఆర్ డి ఓ శ్రీనివాస్,సి పి ఓ వెంకటేశ్వర్లు అధికారులు తదితరులు ఉన్నారు.






# నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేసిన

## చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

చేవెళ్ల మండలం హస్తేపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య ప్రారంభించారు.అనంతరం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దామరగిద్ద వార్డులో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని కూడా ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు మాట్లాడుతూ హస్తేపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను, అలాగే రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది.ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోంది. ఒక ఇల్లు అంటే కేవలం గోడలు కాదు... అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం, భవిష్యత్తుకు బలమైన పునాది.అలాగే గ్రామ అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సీసీ రోడ్డుతో ప్రజలకు రాకపోకలు సులభం అవుతాయి, గ్రామ అభివృద్ధికి ఇది మరో అడుగు ముందుకు. దామరగిద్ద వార్డులో కూడా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. పట్టణం అయినా, గ్రామం అయినా ప్రతి ఒక్కరికీ సమానంగా అభివృద్ధి చేరాలని మా ప్రభుత్వ లక్ష్యం.మీ అందరి సహకారంతో చేవెళ్ల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాం. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ మీ ముందే ఉంటాను.





# కూకట్ పల్లి సర్వే నెంబరుతో ఖానామెట్ చెరువు కబ్జా..

## కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ సీపీఐ ఆందోళన..

### కబ్జాల నుండి కాపాడకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్న సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు

### అధికారుల నిర్లక్ష్యంపై టి.రామకృష్ణ మండిపాటు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఖానామెట్ చెరువును కొంతమంది బిల్డర్లు కబ్జా చేసి దానికి కూకట్ పల్లి సర్వే నెంబరు జత చేసి చెరువులు కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, టి.రామకృష్ణ డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి లోని భూములకు కోట్ల రూపాయల విలువ ఉండడంతో అక్రమ కబ్జాదారులు ఇట్టి భూములపై కన్ను వేసి లేని సర్వే నెంబర్లను సృష్టించి చెరువులను నాలాలను కుంటలను కనుమరుగు చేసి వేలకోట్ల రూపాయలను అర్జిస్తున్నా.. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా అధికారులు నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరించడం ఏమిటని వారు నిలదీశారు. ఖమ్మం జిల్లా వెలగమట్లలో మన హైదరాబాదులో పేదలు నిర్మాణం చేసుకున్న పూరి గుడిసెలను రాత్రికి రాత్రే కూల్చేసిన హైడ్రా అధికారులు ధనవంతులు నిర్మాణం చేస్తే ఇండ్లు కనబడడం లేదా అని వారు ప్రశ్నించారు. హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే అక్రమ కబ్జాదారులపై కొరడా జులిపించి తక్షణమే కూల్చివేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని లేకపోతే వారితో హైడ్రా కుమ్మక్ అయిందని ప్రజలు నమ్మే అవకాశాలు ఉన్నాయని అన్నారు. చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి అయినా హైడ్రాధికారులు ఈ అక్రమ కబ్జాదారులపై కేసులు పెట్టి అరెస్టులు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ అక్రమ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అలాగే హైడ్రాధికారులను కలిసి అప్పటికి చర్యలు తీసుకోకపోతే కోర్టుకు సైతం వెళ్తామని అన్నారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె. చందు యాదవ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కే. వెంకటస్వామి, పార్టీ నాయకులు తుపాకుల రాములు, ఖాసీం, వెంకటేష్, జెట్టి శ్రీను, తిరుపతయ్య, కిరణ్, బాలస్వామి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.






# మాజీ ఎంపీపీని పరామర్శ.

**కమాన్ పూర్ శ్రీలగిరి వార్త ఏప్రిల్ 30.**

కమాన్ పూర్ మాజీ ఎంపీపీ మల్యాల రామ్ చంద్రం గౌడ్ ను పరామర్శించారు. కమాన్‌పూర్ మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రం గౌడ్ చిన్న కుమార్తె పడాల సుప్రజ ఇటీవల మృతి చెందగా రాంచంద్రం గౌడ్ పెద్ద కుమారుడు రవీందర్ తో 1990-91 వరకు పదో తరగతి వరకు చదువుకున్న పూర్వా విద్యార్థులు రామచంద్ర గౌడ్ కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు.



# నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల పర్యాటక అభివృద్ధి జిల్లా కలెక్టర్

**నీలగిరి వార్త**

సోమశిలను సరికొత్తగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సోమశిలను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలని లక్ష్యం కొల్లాపూర్ పరిధిలోని సోమశిల పర్యటన చేసిన కలెక్టర్ పర్యాటక అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించిన అధికారులు ఎకో టూరిజం ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష హేలీ టూరిజం, పర్యాటక సౌకర్యాలపై వివరాలు సేకరణ 167కే జాతీయ రహదారిపై కేబుల్ వంతెన పనులపై ఆరా ప్రకృతి సోయగాలతో సోమశిలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలి ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తే ప్రముఖ టూరిజం హబ్‌గా ఎదుగుతుంది పర్యాటక రంగ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పర్యాటకం కీలకం ప్రభుత్వం దృష్టి సారిస్తే దేశవ్యాప్త గుర్తింపు సాధ్యం నల్లమల కొండలు, కృష్ణా నది, శ్రీశైలం బ్యాక్‌వాటర్స్‌తో సహజ సౌందర్యం ప్రకృతి సంపదను కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధి అవసరం పర్యాటకులకు ప్రాథమిక సదుపాయాలు, భద్రత, పారిశుధ్యంపై దృష్టి నివాస వసతులు మెరుగుపరచాలని అధికారులకు ఆదేశాలు కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణం కీలకం వంతెన పూర్తైతే రెండు రాష్ట్రాల మధ్య రవాణా మెరుగుదల పర్యాటకుల రాకపోకలు పెరిగే అవకాశం పర్యాటకంతో చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి జిల్లా ఆర్థిక ప్రగతికి టూరిజం కీలక రంగం శాఖల సమన్వయంతో నాగర్‌కర్నూల్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలి కలెక్టర్ వెంట ఆర్డీవో బన్సీలాల్, టూరిజం అధికారి నరసింహ తదితరులు పాల్గొన్నారు



# జ్యువెలరీ షాపు ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నీలగిరి వార్త**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నల్లవెల్లి రోడ్లో శ్రీ ఆకారపు కుమారస్వామి జ్యూవెలర్స్ షాప్ ని ప్రారంభించిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే ఇతీ. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ..ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు , మునిసిపల్ వైస్ ఛైర్మెన్ బాదం రమేష్ , టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు , కౌన్సిలర్ నిజాం , డీసీసీ కార్యదర్శి శ్రీనివాసులు మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు





## ఆరికిరేవుల ఇసుక ర్యాంపులో డ్రెడ్జింగ్ బోట్ సీజ్

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు: కొవ్వూరు మండలం ఆరికిరేవుల -1 ఇసుక ర్యాంపులో బుధవారం అర్ధరాత్రి గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను డ్రెడ్జింగ్ చేస్తున్న పడవను జలవనుల శాఖ అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు జలవనుల శాఖ డి ఈ ఆనందబాబు ఏఈ మణికంఠ రాజు అరికి రేవుల -1 ఇసుక ర్యాంపులో బుధవారం ఆకస్మితకు తనిఖీ చేశారు. గోదావరి నదిలో ఇసుకను డ్రెడ్జింగ్ చేస్తున్న పడవని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. డీఈ ఆనందబాబు మాట్లాడుతూ గోదావరి నది నుండి నేషనల్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను డ్రెడ్జింగ్ చేస్తున్నారని ఒక పడవను స్వాధీనం చేసుకున్నావని తెలిపారు



## పదో తరగతి ఫలితాల్లో నారాయణ స్కూల్ విజయకేతనం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : నారాయణ స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ఈ ఫలితాలు పాఠశాల అందిస్తున్న నాణ్యమైన బోధనను మరోసారి రుజువు చేశాయని ప్రిన్సిపల్ ఎం రాంబాబు తెలిపారు కొవ్వూరు 3 డాబాల వీధిలో ఉన్న నారాయణ స్కూలు నందు గురువారం వచ్చిన పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు కొప్పిశెట్టి శరణ్య అభిరామి 593/600 మార్కులు చీకట్ల అక్షయ నాగ సాయి 592/ 600మార్కులు నాలం దేదీప్య 591/600 మార్కులు భవ్య శ్రీ 590/ 600మార్కులు సాధించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాంబాబు ఎంతో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకున్న పిల్లలను అభినందించారు. నాలుగు సంవత్సరాల నుండి కంటిన్యూస్ గా నూరు శాతం పాస్ పర్సెంటేజ్ తో అత్యధిక యావరేజ్ 528 సాధించడం జరిగిందని తెలియజేశారుఈ సందర్భంగా డీజీఎం రామి రెడ్డి ఆర్ఐ సురేష్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ డీన్ మనోహర్ ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం విద్యార్థులను అభినందించారు



## పదవ తరగతి ఫలితాల్లో మాంటిటిస్సోరీ లో ఉత్తమ ఫలితాలు

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**

తాళ్లపూడి 2026 - పదవ తరగతి







ఫలితాల్లో తాళ్లపూడి మండలం లోని మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించారని స్కూల్ కరెస్పాండంట్ వి. వి అనీష్ తెలిపారు. రాచపోతుల మేఘన (586), దేవిశెట్టి మధు (585), కత్తిరి సంజన (578) సాధించారని ఆయన తెలిపారు. 22 మంది విద్యార్థులకు 550 మార్కులకు పైగా , 45 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు పొందారని మాంటిస్సోరి స్కూల్ కరెస్పాండంట్ వి. వి అనీష్ తెలిపారు , పరీక్షలకు హాజరైన 70 మంది విద్యార్థుల్లో 69 మంది ఫస్టుక్లాస్ లో ఉత్తిర్ణులైనారని తెలిపారు. ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.




## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నూలువారి సత్రం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేటి నుండి నూలు సత్రం ఆధ్వర్యంలో ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో బాలకృష్ణ, దిసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి మాజీ మున్సిపల్ చైర్మన్, సూరపని చిన్ని , నూలు సత్రం చైర్మన్ నాళం శ్రీనివాస్ కొవ్వూరు పట్టణ జనసేన మహిళా అధ్యక్షురాలు ట్రస్ట్ సభ్యురాలు కె నవ్య వేమగిరి వెంకట్రావు ,,పెనుమాక జయరాజు , వరిగేటి కాంతరాజు కొప్పాక జవహర్ , కొక్కిరిపాటి వెంకటేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు



## స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు విజయకేతనం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు 10వ తరగతి ఫలితాల్లో కొవ్వూరు మండలం ధర్మవరం లోని స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. కొవ్వూరు నియోజకవర్గం లోని ప్రవేట్ స్కూల్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులుగా నిలిచారు. పోలిశెట్టి వర్షాంజలి (ధర్మవరం)596 మార్కులు సాధించి నియోజకవర్గం లోనే ప్రధమ స్థానం లో నిలిచినట్లు కరస్పాండెంట్ రామకృష్ణం రాజు వెల్లడించారు. కాగా బెల్లపు కొండ నయన వెంకట సత్య శ్రీ (పెనకనమెట్ట)593 మార్కులు, కట్టా వీర వెంకట సత్యనారాయణ (దొమ్మేరు)588 మార్కులు, వేము లీలావైష్ణవి (పెద్దేవం)588 మార్కులు, నామన జస్వంత్ వెంకట సాయిరాం (పెద్దేవం)583 మార్కులు, పోలిశెట్టి విజయ దుర్గ (ధర్మవరం)581 మార్కులు సాధించారని మొత్తం 67 మంది విద్యార్థులకు గాను 550 పైగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 23 మంది కాగా 500 పైగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 48 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరిని అభినందిస్తూ స్కూల్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపల్ పేరిచర్ల పద్మ , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## విలేకరి జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి.

### నిజాలు రాస్తే హత్యలు చేయడం దారుణం...

### జర్నలిస్టుల రక్షణ చట్టం వెంటనే కల్పించండి...

**మంత్రాలయం, ఏప్రిల్ 30 నీలగిరి వార్త**

మంత్రాలయం:చిత్తూరు జిల్లా వీ కోట ఆంధ్ర జ్యోతి సీనియర్ రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని అతి కిరాతకంగా హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఏపీయూడబ్ల్యూజే మంత్రాలయం తాలుకా అధ్యక్షుడు జయరాజ్ డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రమైన మంత్రాలయంలో తాలూక,మండల కమిటీ సంయుక్త అధ్వర్యంలో జగన్ మోహన్ రెడ్డి హత్య కు నిరస్తూ రాఘవేంద్ర కూడలి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి ఇటీవల వార్తలు రాశారన్నారు. అయితే ఇది జీర్ణించుకోలేని వ్యక్తులే జగన్మోహన్ రెడ్డిని హత్య చేశారని ఆరోపించారు.ఈ హత్య పై లోతుగా దర్యాప్తు చేయాలని, హత్య చేసిన వారిని, హత్య వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.పత్రిక స్వేచ కోసం భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జరగకుండా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు.అనంతరం తహశీల్దార్ రమాదేవి కి డిమాండ్ల తో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాలుకా ప్రధాన కార్యదర్శి హుసేని జీ రావు , కోశాధికారి సాబువలి , తాలుకా ఉపాధ్యక్షులు గోవిందు,మండల అధ్యక్షులు రానోజీ, వడ్డే మాధవ్, మండలాధ్యక్షులు రఫీ,ఉపాధ్యక్షులు, ఈరన్న,వీరేష్ , ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ, కోశాధికారి రామస్వామి, భీమ ఏపియూడ్ల్యుజే సభ్యులు ప్రకాష్ రెడ్డి, పరమేష్ గౌడ్, రవి , రఫి ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## అంగరంగా వైభవంగా నరసింహ స్వామి జయంతి వేడుకలు.

**మంత్రాలయం, ఏప్రిల్ 30 నీలగిరి వార్త**

మంత్రాల మండలం మాధవరం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నరసింహ జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు పి.నర్సారెడ్డి, సునీత దంపతులు స్వామివారికి విశేష పూజలు, కల్యాణోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, మహా నివేదనలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి ఆయన కుమార్తె ప్రియాంక రెడ్డి ఆలయానికి విచ్చేసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబం తరపున మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రియాంక రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం చేశారు.నరసింహ జయంతి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.



## తలారిని మర్యాదపూర్వకంగా కలిసిన తోట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ని రాజానగరం నియోజవర్గ పరిశీలకులుగా నియమించిన సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి తలారి వెంకటరావు నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం పాల్గొన్నారు




## శ్రీ మఠంలో ఘనంగా శ్రీ నరసింహ జయంతి వేడుకలు.

**మంత్రాలయం, ఏప్రిల్ 30 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలోశ్రీ నరసింహ జయంతి సందర్భంగా శ్రీ మఠంలోని శ్రీ విభుధేంద్ర తీర్థ స్వప్నలబ్ధ శ్రీ షోడశబాహు నరసింహ దేవేరులకు హెచ్.హెచ్.శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ మహా అభిషేకం నిర్వహించారు.
ఈ పవిత్ర ఘట్టాన్ని తిలకించేందుకు శ్రీ మఠానికి చెందిన భక్తులు మరియు శిష్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దైవానుగ్రహం పొందారు.అనంతరం పీఠాధిపతులు భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న దేవాలయానికి అరుదైన గౌరవం

### దివ్య భారత్ పుస్తకంలో కొండగట్టు దేవాలయానికి చోటు

**చొప్పదండి ని.వ మల్యాల మండలం ఏప్రిల్ 30 నీలగిరి వార్త**

తెలంగాణలోని అత్యంత శక్తివంతమైన పుణ్యక్షేత్రంగా పేరు ఉన్న జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ప్రసిద్ధి చెందిన కొండగట్టు అంజన్న ఆలయానికి అరుదైన గౌరవం దక్కింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రమదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు భారత దేశంలోని ముఖ్యమైన దేవాల యాలు, చారిత్రక ప్రదేశాలు, పర్యాటక కేంద్రములపై అవగా హన కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం. ఈ నేపథ్యంలో, జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న ఆలయం ఎంపిక కావడం ప్రాంతీయంగా గర్వకారణంగా మారింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక ప్రాచీన, ప్రసిద్ధ ఆలయాలు ఉన్నప్పటికీ, వాటిలో కేవలం కొండగట్టు అంజన్న ఆలయానికే దివ్య భారత్" పుస్తకంలో చోటు దక్కడం ప్రత్యేకతగా నిలిచింది.ప్రతి సంవత్సరం లక్ష లాది మంది భక్తులు

# అంబలి, మజ్జిగ వితరణ.

## హిందూ సనాతన ధర్మసేవ సమితి ఆధ్వర్యంలో

## ప్రారంభించిన నగర మేయర్ కొలగని శ్రీనివాస్...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

హిందూ సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో 49వ డివిజన్ భాగ్యనగర్ కాలనీలోని యూనియన్ బ్యాంక్ ముందు ప్రతిరోజు అంబలి, మజ్జిగ వితరణ చేపట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు.. గురువారం రోజున గాండ్ల మహదేవ్ పుట్టినరోజు సందర్భంగా 49వ డివిజన్లోని భాగ్యనగర్ లో అంబలి వితరణ చేపట్టారు. ఇట్టి అంబలి వితరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండాకాలంలో వేడిమిని తట్టుకోవాలంటే అంబలి ,మజ్జిగ పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. భాగ్యనగర్లో మజ్జిగ, అంబలి వితరణ కార్యక్రమం చేపట్టడంఅభినందనీయమన్నారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, బండ రమణారెడ్డి, బోయిన్పల్లి ప్రవీణ్ రావు, గాజా రమా శివరాం, కర్రే పద్మ అనిల్. సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు భూమ రావు, ఈగం రవికుమార్, నారోతం రెడ్డి, లంబ సుధాకర్ రెడ్డి, నలమాచూ సంతోష్, రాజు, ముదుగంటి ప్రవీణ్, ఎన్నం ప్రవీణ్, అప్పాల శ్రీనివాస్, పచ్చునూరి నరేందర్, నందెల్లి జమున, శిరీష, విజయ లక్ష్మి, అమలా తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ కప్ క్రికెట్ కిట్లను క్రీడాకారులకు అందజేసిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా పంపిణీ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించగా ఇటీవల దిగ్విజయంగా ముగిసింది. ఇందులో భాగంగా పాల్గొన్న జట్లకు ప్రోత్సాహకంగా ఉండేందుకు వేములవాడ అర్బన్ మండలంలోని ఆరు జట్ల క్రికెట్ క్రీడాకారులకు గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ కప్ తో క్రికెట్ క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి పెంపొందడమే కాకుండా గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు తమ ప్రతిభను చాటారన్నారు. టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని జట్లకు క్రికెట్ కిట్లను అందజేసి వారికి ప్రోత్సాహంగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారులను వెలికి తీస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఎప్పుడు ముందున్నారని గుర్తు చేశారు. క్రికెట్ ఏ కాకుండా భవిష్యత్తులో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, మాజీ జడ్పీటీసీ మ్యకల రవి, సర్పంచులు రెడ్డవేణి పరశురామ్, ఉరడి సునీత రాజిరెడ్డి, ముత్త సంజన మహేష్, ఉప సర్పంచ్ ఈర్నల రాజు సీనియర్ నాయకులు రంగు రాములు, వెంకటరమణ, సందీప్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, హరికృష్ణ, కట్టతిరుపతి, ఎర్రం రవి, రాజశేఖర్, నాగార్జున, సాయి గౌడ్, పార్లపెల్లి రవి, నరేష్, బాలరాజు, ఆదిత్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.





# మిషన్ వాత్సల్య " సేవల కోసం దరఖాస్తు చేసుకోవాలి.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగరా బాల భద్రత వారోత్సవాల్లో సందర్భంగా "దత్తత సహాయ కేంద్రం "గురించి కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్లో ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్లకు బస్సుల్లో ప్రయాణం చేసేటటువంటి ప్రయాణికులకు లీగల్ గా మహిళా శిశు సంక్షేమ శాఖ లోని "మిషన్ వాత్సల్య " సేవల ద్వారా దంపతులు దరఖాస్తు చేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రాజేశం, కంట్రోలర్ శ్రీనివాస్ చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ గారు, మిషన్ వాత్సల్య సిబ్బంది సిబ్బంది సాదినేని రమేష్ చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి సుందరగిరి సాయికిరణ్ గౌడ్ ,ప్రయాణికులు పాల్గొన్నారు.



# నాంపల్లి గుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం దత్తత దేవాలయమైన నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిదే వైశాఖ శుద్ధ చతుర్దశి గురువారం సందర్భంగా విశేష కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 6.30 గంటలకు అభిషేకం, బలిహరణం నిర్వహించగా, ఉదయం 10.30 గంటలకు శ్రీ భూనీలా సమేత లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నివేదన, తీర్థప్రసాదాల పంపిణీ చేశారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పూర్ణాహుతి, బలిహరణం, మంగళా శాసనం, తీర్థప్రసాద కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కన్యాదాతలుగా రాచకొండ శ్రీ రామాచార్యులు, శ్రీమతి సంధ్య పాల్గొనగా, కళ్యాణోత్సవ దాతలుగా కరీంనగర్కు చెందిన కోటోజు శ్రీనివాస్, శ్రీమతి సుష్మ సేవలు అందించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు అంగరంగ వైభవంగా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీడ టెంట్లు, కూలర్లు, చల్లని నీటి పందిళ్లు ఏర్పాటు చేశారు. స్వామివారి కళ్యాణ మండపాన్ని రంగురంగుల పూలతో అలంకరించి, గ్రీన్ మ్యాట్స్, అరటి తోరణాలు, మామిడి ఆకులతో సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు జరిగాయి. ఆమె కళ్యాణోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.








# నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్మెడ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చింతలటానా గ్రామానికి చెందిన బియ్యాల ప్రమోద్ రావు వివాహం బుధవారం జరగగా నూతన వధూవరులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆశీర్వదించారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సీనియర్ నాయకులు మ్యాకల రవి, సర్పంచ్ రెడ్డవేణి పరశరామ్, నాయకులు ముత్త మహేష్ తదితరులు ఉన్నారు.





# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ఉద్యోగుల వీడ్కోలు సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడలో గురువారం రోజున పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భీమేశ్వర సదన్లో జరిగింది. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం టిఎన్జిఓస్ స్పెషల్ యూనిట్ మినిస్టీరియల్ నాలుగో తరగతి సిబ్బంది యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ మధు రఘునందన్ అలాగే స్వీపర్ విధులు నిర్వహించిన బి. కమలని సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రమాదేవి మరియు ఇతర ఉద్యోగులు వారి సేవలను స్మరించుకున్నారు. ఆలయం మరియు యూనియన్ తరపున వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం, చిత్రపటం అందజేసి ఆశీర్వచనం చేశారు వేద పండితులు ఆశీర్వదించగా ఆలయ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# విహెచ్ కు అభినందన సత్కారం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు బీసీ సంక్షేమ శాఖకు మంత్రి హోదాతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన సందర్భంగా జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్, బర్కత్ పుర మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ నేతలు, కార్యకర్తలు గురువారం ఆయనను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



## వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు.

### వరంగల్ జిల్లా అధ్యక్షులు మాటూరి (కురిమిల్ల) రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులాల వారిగా జనాభాలో విశ్వబ్రాహ్మణ కులంలో విశ్వబ్రాహ్మణ వృత్తులైన కమ్మర, వడ్రంగి, కంచర, శిల్పకారులు, కంసాలి (అవుసుల) అనే వృత్తులను కులాలుగా ప్రకటించినందున రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులుగా ప్రకటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యశారద కు విశ్వబ్రాహ్మణ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాటూరి (కురిమిల్ల) రమేష్ సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు ప్రకటించిన సందర్భంగా విశ్వబ్రాహ్మణ వృత్తులైన కమ్మరి, వడ్రంగి , కంచర, శిల్పకారు, స్వర్ణకారులైన ఈ ఐదు వృత్తులను కులాలుగా పరిగణించకుండా వృత్తులుగా మాత్రమే గుర్తించి విశ్వబ్రాహ్మణులుగానే పరిగణించాలని డెడికేటెడ్ కమిటీకి మా విశ్వబ్రాహ్మణ సంఘాలు నివేదికలు, వినతులు ఇచ్చారని తెలిపారు. మా వినతు లను పరిగణలోకి తీసుకోలేదని, ప్రభుత్వం ప్రకటించిన కులాల వివరాల ద్వారా మాకు అర్థమై మీకు మా సంఘాల ద్వారా విజ్ఞప్తి చేయుచున్నాము. మా వృత్తులను ప్రభుత్వం ద్వారా ఆర్థిక ప్రయోజనం క్రింద ఇతర అభివృద్ధి సంక్షేమ ప్రయోజనాల రిత్యా మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు. కులంగామాత్రం విశ్వబ్రాహ్మణ కులంజాబితాలో కాకుండా మా జనాభాను విడి విడిగా ప్రకటించారు, కాబట్టి దయచేసి ఒకే కులం ఒకే జనాభాగా పరిగణలో తీసుకొని గెజిట్ ద్వారా మా ఐదు కులాల జనాభాగా విడివిడిగా ప్రకటించిన జనాభాను విశ్వబ్రాహ్మణులు అనబడే మమ్ములను ఒకే కులంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నా మని అన్నారు. కావున మా విజ్ఞప్తిని ప్రభుత్వం గుర్తించి తక్షణమే విశ్వబ్రాహ్మణ కులంగా ప్రకటిస్తారని విశ్వసిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పంచకోటి సాంబమూర్తి, కోశాధికారి సింధోజు సుమన్ కమిటీ సభ్యులు గన్నోజు సంజీవ, ఊసాల శ్రీనివాస్, గన్నోజు బాబు చారి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఎస్ సి 2026 పరీక్ష ఫలితాలలో కివీ విద్యార్థుల ప్రభంజనం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి 2026 పరీక్షా ఫలితాలలో కివి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో అత్యధిక మార్కులు సాధించి మరోసారి నెంబర్ వన్ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ప్రకటనలో తెలియజేశారు ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో అత్యధిక మార్కులు సాధించిన పూల మనోజ్ఞ 579 మార్కులు ,రాచర్ల లక్ష్మీ ప్రసన్న 578 మార్కులు పెయింటకర్ జశ్విత 575 మార్కులు శివరాత్రి అశ్విన్ కుమార్ 568, బూర అనుదీప్ 566మార్కులు.బొల్లం యశ్వంత్ 554 బసవరాజు సహస్ర 553ఆకు తోట మేఘన 552 క్షీరసాగర్ సాహితి 550బోద్దని పావని 549 కోడం ఆరూప్యాంజలీ 548 జడల వైశాలిని 547 మార్కులు 500 కు పైగా మార్కులు 34 మంది విద్యార్థులు మరియు ప్రతి సబ్జెక్టులో 99 లేదా 100 మార్కులు సాధించి అండర్ రైల్వే గేట్ లోనే మొదటి స్థానంలో నిలిచిన ఈ విద్యార్థులను పాఠశాల యజమాన్యం వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని అధ్యాపక బృందం పూజారి మురళి కే శ్రీధర్ బి శాంతకుమారి జి రాకేష్ ఎం రమేష్ బాబు రజనీష్ ఇతర అధ్యాపక బృందం పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.




## కార్పొరేట్ సంస్థలు మన దగ్గరికి వస్తున్నాయి.

### ప్రొఫెసర్ సుంకరి జ్యోతి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లోని ఉద్యోగ కల్పన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ కార్పొరేట్ కంపెనీ మ్యాట్రిక్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ భర్తీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ హైదరాబాదులోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలు మన కళాశాలకు వచ్చి ఉద్యోగ భర్తీ కోసం డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటువంటి అవకాశాన్ని కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, ఇంటర్వ్యూలలో ధైర్యంగా పాల్గొనడం ద్వారా మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల ఉద్యోగ కల్పన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్ జితేందర్, డాక్టర్ సరిత, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగ కల్పత కేంద్రం నిర్వహించిన రాత పరీక్షకు 200 మంది విద్యార్థులు హాజరైనారు.




## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం ద్వజస్తంభ ప్రతిష్ట.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నర్సంపేట పట్టణ మల్లంపెల్లి రోడ్ వల్లబ్ నగర్ లో కోరికల కొంగు బంగారమైన అభయాంజనేయ స్వామి ఆలయం పురాతన చరిత మహిమన్వితమైనది, ఆలయ ధర్మకర్తలు, విశిష్ట దాతలు, రాజకీయ పెద్దల సహకారం, వల్లభ నగర్ నర్సంపేట చుట్టు ప్రక్కల మహిళా లోకం మధ్య ఆలయ ద్వజస్టభం ప్రతిష్ట, సుబ్రమణ్య, గణేష, దుర్గామాత, జంటనాగులు, నవగ్రహ, శివ నందీశ్వర, గుడి గోపురం ప్రతిష్ట ప్రతుస్తా, పరి హార కుంభాభిషేకం ప్రముఖ తాంత్రిక్ డాక్టరేట్ బీరుద్దాన్కితులు ప్రదీప్ తంత్రి వారి ఖర కముల మధ్య కేరళ తాశీత్రిక పద్దతిలో పూజాదికలు ఘనంగా నిర్వహిస్తు సాయంత్రం వల్లభ నగర్ మహిళా భక్తులచేసామూహిక కుంకుమార్చన, లలితా సహస్రనామ స్త్రోత్ర పారాయణం ఉంది హనుమాన్ మాలా దారణ భక్తులు పాల్గొని కార్యక్రమం ప్రారంభం చేశారు, ఇట్టి ఆలయం విశిష్టత చిరంజీవి ఆంజనేయ స్వామి మనకి దక్షిణ ముకంగా ఉండు భక్తులకి దర్శనమిస్తూ మనస్సులో కోరిక అనుకున్న వెంటనే తీర్చే అభయాంజనేయ స్వామిగా నోరారా ఆ నోటా ఈ నోటా వింటూ శక్తి మహిమ ఉన్నది అంటే ఇక్కడే అని భక్తుల విశ్వాసం, ఇట్టి కార్యక్రమం లో ప్రదీప్ శర్మ కేరళ తాశీత్రిక పద్దతిలో ఆలయము చుట్టూ దిగ్బన్ధము చేసినారు, వికాస తరంగిణి మహిలా భక్తుల మధ్య అధిక సంఖ్యలో కుంకుమార్చన లో పాల్గొన్నారు, ఈ రోజుతో భగవత్ బంధువులు అందరూ విచ్చేసి కార్యక్రమం దిగ్విజయం చేశారు.



## 30న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉద్యోగ మేళా.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 30న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సూపర్ జ్యోతి వెల్లడించారు. కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ మ్యాట్రిక్స్ ఫార్మా కంపెనీ సహకారంతో ఈ ఉద్యోగ మేళా జరుగనుంది.ఈ సందర్భంగా నిర్వహించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఓఎస్డీ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి పాల్గొని విద్యార్థులకు మార్గదర్శక సూచనలు చేశారు. ప్రస్తుత కాలంలో నైపుణ్యాల అభివృద్ధి కీలకమని, ఇలాంటి ఉద్యోగ మేళాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ ఉద్యోగ మేళాలో కెమిస్ట్రీ తో డిగ్రీ , పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు, ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ సెల్ అధికారి డాక్టర్ జితేందర్ పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో విష్ణు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గురువారం ఉదయం 10 గంటలకి గూడూరు గ్రామం మండలంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి మంగళషాషణములతో వార్షిక బ్రహోత్స వాళ్ళో భాగంగా వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి అష్టోత్తరపూజలు, విష్ణు సహస్ర నామపారాయణము ఘనంగా నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో గూడూరు గ్రామం మహిళలు, అంజన్న మాలాధార భక్తులు నర్సంపేట జ్ శాఖ బాధ్యులు మహిళలు పాల్గొన్నారు, శ్రీ నారాసింహ స్వామి జయశీతోత్స వాళ్ళో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆ సంస్థ కార్యదర్శి రంగనాథ స్వామి తెలిపారు, కార్యక్రమం లో కన్వీనర్ డాక్టర్ చామర్తి నందాకిశోర్, కోశాధికారి మెరుగోజు. రేణుక, కార్యకర్తలు చల్ల.వెంకట్ రెడ్డి శోభరాణి, రాధిక, చిలువేరు సాయి శ్రీనివాస్, పంచమర్తి సరిత, సంకినేన జ్యోతి కార్యవర్గ సభ్యులు పాల్గొని తీర్థ వినియోగం తో కార్యక్రమం సుసశీపన్నం ఐనది నిర్వాహకులు తెలిపారు.



## రైతుకు ఎటువంటి ఇబ్బంది కలుగనియ్యం

### బొమ్మకల్ వద్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ రూరల్ మండలం 30(నీలగిరి వార్త)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అన్నివిధాలా ఆదుకుంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ వద్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నరేందర్ రెడ్డి రైతులతో ముచ్చటించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గత ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా రుణమాఫీ, రైతు భరోసా, సన్నాలకు బోనస్ ఇలా అనేక రకాలుగా రైతులను ఆదుకోవడం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఈవో రమేష్, కార్పోరేటర్లు గాదె రూప శ్రీనివాస్,మేకల వెంకటేష్, నాయకులు కాంరెడ్డి రాంరెడ్డి, బీరం ఆంజనేయులు, కపిల్ మాధవ్,శ్రీధర్ రెడ్డి,రాజి రెడ్డి, వెంకటేష్, సాయిని తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## సంగీత ఆత్మహత్యకు కారణమైన వారిని అరెస్ట్ చేయాలి.

జయశంకర్ భూపాలపల్లి.ఏప్రిల్ 30,నీలగిరి వార్త

జయశంకర్ భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సాధు సంగీత ముదిరాజ్ అనే మహిళ పోలీస్ ఇటీవల ఆత్మహత్య చేసుకోవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే, సంగీత ఆత్మహత్యకు కారణమైన వ్యక్తులను ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం శోచనీయం మని టీ ఆర్ పీ పార్టీ అభిప్రాయం పడింది. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ గ హనుమకొండలోని సాధు సంగీత కుటుంబాన్ని వారి నివాసంలో గురువారం కలిసి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి మనోధైర్యం చెప్పి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ....రాష్ట్రంలో ఒక మహిళ కానిస్టేబుల్‌కే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక బీసీ మహిళ ప్రాణాలు కోల్పోయినా, ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పోలీస్ వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఆధునిక సాంకేతికత ఉన్నప్పటికీ నిందితులు స్వేచ్ఛగా తిరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. సాధు సంగీత ఆత్మహత్యకు కారణమైన ప్రతి ఒక్కరిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బాధిత కుటుంబానికి ఆర్థికంగా న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లు నెరవేర్చే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా నాయకులు మోటపోతుల సమ్మయ్య, వైద్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం.

ప్రజా క్రాంతి,గోదావరిఖని :

గోదావరిఖని 5 ఇంక్లైన్ లో నివాసం ఉంటూ ఆటో నడుపుకొని కుటుంబాని పోషించుకుంటున్న ఆటో డ్రైవర్ కుమార్తె పెళ్లి గురువారం నిశ్చయం కాగా బుధవారం రాత్రి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ (మెడికల్ అసోసియేషన్ ) సహకారంతో పెళ్లి కూతురు కుటుంబ సభ్యులకు మెడికల్ అసోసియేషన్ సభ్యుల చేతుల మీదుగా కూలర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ కె. రాజేందర్ హాజరై మాట్లాడారు. గోదావరిఖని మెడికల్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ ఆడపిల్ల పెళ్లికి సహాయం కోరగానే తమ వంతు సహాయంగా కూలర్ అందించడం జరిగిందని తెలిపారు. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ముందు ముందు తమ సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వి.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. ఆడబిడ్డ పెళ్లికి సహాయం కోరగానే స్పందించి గోదావరిఖని మెడికల్ అసోసియేషన్ సభ్యులు సహకారంతో ఆర్థిక సహాయం అందించినందుకు వారందరికీ తమ సంస్థ ద్వారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని సురభి శ్రీధర్ తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని. తాము చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకార అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు పి. సతీష్ , పి. శ్రీనివాస్,ఎన్. కరుణాకర్ రెడ్డి, డి. విష్ణుమూర్తి, బి .రాజేందర్, ఇ. సురేందర్, కె. వెంకన్న, జె .చారి, ఎ. రాజశేఖర్,బి. జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి భద్రేశ్వర ల కళ్యాణ బ్రహ్మోత్సవాలు 12 రోజు.

# చక్ర తీర్థోత్సవం( చక్రస్నానం) ధ్వజ అవరోహణం, ఘట్టాభిషేకం, పూర్ణాహుతి,చూర్ణోత్సవం,







వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత పన్నెండు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహింపబడుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజు చక్రతీర్థోత్సవం (చక్రస్నానం), ధ్వజ అవరోహణం, ఘటాభిషేకం పుష్పయాగంతోలి సుసంపన్నమయ్యాయి. అమ్మవారికి ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన తర్వాత స్నపనవిధి విశేష పూజాదికములు నిర్వహించి, పూర్ణాహుతి నిర్వహించిన పిమ్మట అమ్మవారికి చూర్ణోత్సవంలి జరిపారు. ఈ రోజు సువాసినీమణులు (ముత్తయిదువలు) అందరూ కలసి జరిపిన చూర్ణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారి అభిషేకానికి పసుపుకొమ్ములు, సుగంద ద్రవ్యాలు అన్నీ ఒకచోట చేర్చి తిరగలిలో వేసి ముత్తయిదువలు విసిరి అమ్మవారికి ఒక పాత్రలో సమర్పించారు. ఈ చూర్ణాన్నే చక్రతీర్ణోత్సవంలో మరియు అమ్మవారికి నలుగు పిండిగా ఉపయోగించి స్నపనం జరుపుతారు. చక్రతీర్థోత్సవం (చక్రస్నానం) ముఖ్య అర్చకులు శ్రీ వెంకటనాగరాజ శర్మ నేతృత్వంలో శ్రీ వేముగంటి సుధాకర్ శర్మ ద్వారా వైభవంగా నిర్వహింపబడింది. దర్శించిన భక్తులు ఒక దివ్యానుభూతికి లోనయి ఆనంద పరవశులయ్యారు. అనంతరం భేరీతాడనం జరిపి ధ్వజావరోహణం చేశారు. బ్రహ్మోత్సవ నిర్వహణలో అధికారుల, అర్చకుల, భక్తులు లేదా తదితరులెవ్వరివల్లనైనా జ్ఞాతాజ్ఞాతంగా జరిగిన పొరపాట్లు లేదా న్యూనాతరిక్త దోషాలవల్ల సంక్రమించే పాపం తొలగిపోయి బ్రహ్మోత్సవ సంపూర్ణ సాంగత్వం కలిగి భక్తులందరికీ శుభాలు ప్రాప్తింపజేయడానికి శాస్త్రంలో చెప్పబడిన ప్రకారం అమ్మవారికి శతఘటాభిషేకం జరిపి రాత్రి పుష్పయాగం నిర్వహించారు. పుష్పయాగంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. శాస్త్రంలో చెప్పబడిన మేరకు పుష్పయాగంలో అమ్మవారికి అర్చకులు పదిసార్లు జరిపిన దశార్చనారాధన భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని ప్రసాదించింది.గురువారం ఉదయం దేవాలయములో అమ్మవారి ఊరేగింపు నిమిత్తము తన సొంత ద్రవ్యం కోటి రూపాయల వ్యయంతో వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఈరోజు అడ్వాన్సుగా 45 లక్షల రూపాయలు చెల్లించి ముప్పయి అడుగుల రథం తయారీకి మహారాష్ట్ర నాగపూర్ నుండి తెప్పించిన మేలు రకం టేకు కలపతో శిల్పి గిర్మాజి ప్రవీణ్ చారి ఆధ్వర్యంలో రథం తయారీకి దేవాలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, జారతి వెంకటేశ్వర్లు, బింగి సతీష్, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, మూగా శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత మరియు ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూజలు నిర్వహించి పని ప్రారంభించారు.ఆలయ సహాయ కమీషనర్ ఈ.ఓ శ్రీమతి రామల సునీత మాట్లాడుతూ శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అధికార, అనధికార ప్రముఖులు, దాతలు, భక్తులు, కులసంఘాలు ముఖ్యంగా ఎలక్ట్రానికి మరియు ప్రింట్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నీలగిరి వార్త

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల 1 తిమ్మాపూర్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు తప్ప తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు నీడ తూకం యంత్రాలు ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని కొనుగోలు కేంద్రం మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని రైతు భూమి విస్తీర్ణం పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు అనంతరం మండల కేంద్రంలోని 30 పడకుల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్ మందుల నిల్వలు ల్యాబ్, వార్డులు పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులు సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మే 10 వరకు స్వీయ గణన -- జనగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి: కలెక్టర్ హరిత





నీలగిరి వార్త

'మన జనగణన -- మన అభివృద్ధి'లో భాగంగా జనాభా గణన-2027 మొదటి విడతలో ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు స్వీయ గణన ద్వారా తమ ఇంటి వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ హరిత అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో స్వీయ గణన, ఉపాధి హామీ, నకిలీ విత్తనాలు, ఇంధన కొరత, యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై పత్రిక విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి పాల్గొన్నారు. జనగణన: మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల గణన చేపడతామని, ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. స్వీయ గణన ద్వారా 33 అంశాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, ఎన్యుమరేటర్ వచ్చినప్పుడు వాటిని పరిశీలిస్తారన్నారు. జిల్లాలో 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్‌వైజర్లు, 1689 హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లను గుర్తించామన్నారు. ఉపాధి హామీ: పని ప్రదేశాలలో కూలీలకు నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామని, ఎండ తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటలలోపు పనిని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంధనం, విత్తనాలు: జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని, డిమాండ్‌కు తగ్గట్టు సప్లై ఉందని, పుకార్లు నమ్మవద్దన్నారు. ఖరీఫ్ సీజన్ దృష్ట్యా నకిలీ పత్తి విత్తనాలు, మందులు కొనుగోలు చేయవద్దని, అనుమతి లేని విత్తనాలు, మందులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఆన్‌లైన్ రశీదులు తీసుకోవాలని, ఫర్టిలైజర్ షాపుల యజమానులు ఒత్తిడి చేయవద్దన్నారు. ధాన్యం కొనుగోలు: యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు 34 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి కేంద్రంలో తాగునీరు, నీడ, వెలుతురు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ఎ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధర ఉందని, సన్న రకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఉందన్నారు. కొనుగోలు, రైస్ మిల్లులకు తరలింపు పూర్తిగా డిజిటల్ యాప్ ద్వారా జరుగుతుందన్నారు.స్వీయ గణన, ఇళ్ల గణన విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవా రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి సంపత్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం -- ఈడబ్ల్యూఐడీసీ ద్వారా పనులు వేగవంతం

## ప్రీ ప్రైమరీ, బాలికల టాయిలెట్లు, సప్లిమెంటరీ కోచింగ్‌పై వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష

నీలగిరి వార్త

, ఆసిఫాబాద్, ఏప్రిల్ 30, 2026:

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి మొగిత రాణి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అకాడమిక్ ప్యానెల్ విజిట్, ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో వసతులు, ఆధార్/అపార్ యూ-డైస్ సీడింగ్ పురోగతి, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం, కస్తూరిబా గాంధీ, ఆదర్శ పాఠశాలల్లో ఎస్-ఎస్సీ, ఇంటర్ తప్పిన విద్యార్థులకు కోచింగ్, ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత పడుతున్న మౌలిక వసతుల పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 88 ప్రీ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని, ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుం టున్నామన్నారు కోచింగ్ ఏర్పాటమే 11 నుంచి పకడ్బందీగా నిర్వహిస్తా మన్నారు. వారోత్సవాలలో భాగంగా పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక వసతుల పనులు చేపడతామని, విద్యా ర్థులకు కోచింగ్ ఏర్పాటు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లతో వర్క్‌షాప్, జయశంకర్ బడి బాట కార్యక్రమాలను పకడ్బందీగా చేపడ తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా జనగణన పూర్తి చేయాలి





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజువేములవాడలో జనగణన 2027పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్ల శిక్షణ శిబిరం

జనగణన - 2027ను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. జనగణన 2027 లో భాగంగా హౌస్ లిస్టింగ్ బ్లాక్స్, సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ డిజిటల్ విధానం, స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) పై సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఆఖరి రోజు శిక్షణ కొనసాగుతుండగా, చైర్మన్ పుల్కం రాజు జన గణనకు సంబంధించిన కిట్లను సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి.. నమోదు చేయాలని, అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని, వార్డులలో కుటుంబాల వివరాల సేకరణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న కౌన్సిలర్లకు గాని వార్డ్ ఆఫీసర్లకు గాని మాకు గాని తెలుపగలరు. ఎండాకాలం నేపథ్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎలిమినేటర్స్, ట్రైనర్స్ ఏం.లక్ష్మణ్, తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ రాకేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి గుట్టలో స్వామివారి కళ్యాణోత్సవం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైశాఖ శుద్ధ చతుర్దశి సందర్భంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించగా, ఆలయం తరఫున ఈఓ శ్రీమతి రమాదేవి పట్టు వస్త్రాలు అందజేశారు అనంతరం అర్చకులు వేద పండితులు ఎమ్మెల్యే కి శేషవస్త్రాలు లడ్డూ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు ఇచ్చట ఆలయ అధికారులు ప్రజాప్రతినిధులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు







# స్వీయ గణన ప్రక్రియ ద్వారా జనగణన వేగవంతం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాక్రాంతి, మంచిర్యాల :**

జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ ద్వారా కార్యక్రమం వేగవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బెపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు సూపర్ వైజర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగు తుందని మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగు తుందని ఇందు కొరకు ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన ద్వారా జనగణన ప్రక్రియ వేగవంతం అవు తుందని స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రముఖ వ్యక్తులు గణన అధికారులు యువత స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని జిల్లాలోని అన్ని మండలాలు గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమశీకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో https://se.census.gov.in వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు సమా ధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలిం చుకోవాలని తెలిపారు. మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమ యంలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని వేసవి దృష్ట్యా ఉదయం సాయంత్రం వేళలలో తమకు కేటాయించిన బ్లాక్ లలోని ఇండ్లను సందర్శించేలా కార్య చరణ రూపొందించుకోవాలని ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అంతకుముందు హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సుమన్ తో కలిసి సందర్శించి వార్డులు మందుల నిల్వల ల్యాబ్ ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్ర త్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు గర్భిణుల ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగే విధంగా ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరిగే మేడే కార్మిక దినోత్సవాన్నీ జయప్రదం చేయండి

### కార్మికులకు సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నేడు జరిగే 140వ మే డే సందర్భంగా కార్యక్రమాలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడే ను విజయవంతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ తో పాటు జిల్లా కార్యదర్శి అరుణ్ జిల్లా నాయకులు రాజన్న సత్యం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆశ, అంగన్వాడి, మున్సిపల్, గ్రామపంచాయతీ, బీడీ కార్మికులను, హమాలి కార్మికులను, భవన నిర్మాణ రంగం కార్మికులను, ఆటో కార్మికులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ మేడే అంటే ప్రపంచ కార్మికులకు పెద్ద పండగ అని ఎనిమిది గంటల పని దినం తో పాటు కార్మిక హక్కులు చట్టాలు పోరాడి సాధించుకున్న రోజు అని మేడే అంటే కార్మికుల పోరాట ఫలితంగా సాధించిన విజయం అని, కార్మికులందరూ ఐక్యంగా పోరాడితేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జరిగే మేడే కార్యక్రమాలలో అన్ని రంగాల కార్మికులు అందరూ పాల్గొని మేడే స్ఫూర్తిని చాటాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఏదైతే కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు చట్టాలు లేకుండా చేస్తూ కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

# పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టం

### -సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించడం గొప్ప విషయం

### -మంథని డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్

### -పదవి విరమణ పొందుతున్న కండక్టర్ సత్యనారాయణ, ఎడిసి మల్లయ్యలను సన్మానించిన డిఎం, కార్మికులు

**మంథని నీలగిరి వార్త:: ఏప్రిల్ 30:**

పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టమని, సుదీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించడం గొప్ప విషయమని మంథని డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం మంథని బస్సు డిపోలో పని చేస్తున్న కండక్టర్ సల్వాజీ సత్యనారాయణ, ఎడిసి పేరం మల్లయ్యల పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని అన్నారు. కండజీవించాలని ఆకాంక్షిస్తూ, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఆర్టీసీ కార్మికులకు భోజన కార్యక్రమాలను పదవి విరమణ ఉద్యోగులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ రెడ్డి, డిప్యూటీ సూపర్డెంట్ సుజాత, మెకానికల్ సూపర్ ఇక్బాల్, కార్మిక నాయకుడు కేకే రెడ్డి , వెంగలదాసు ఐలయ్య, దండే సదానందం ,గోపాల్ తో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు, వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం

**కమాన్ పూర్ నీలగిరి వార్త:**

సింగరేణి సంస్థ ఆర్ జి త్రీ జి.ఎం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన ఏరియా సర్వే అధికారి డి.జనార్ధనరెడ్డి, సివిల్ విభాగం జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎస్.రాధాకిషన్ రావు, లను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, తోపాటు అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎంలు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసిన వీరు సంస్థ పట్ల విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, విభాగధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజేంద్ర కుమార్, షబ్బీరుద్దీన్, సి.జె.సురేఖ, ఆర్.రాజేశ్వరి, రవి చరణ్ తోపాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# అల్ఫోర్స్ మహిళా కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతం

### గ్రాడ్ గురు ఇన్నోవేషన్స్ సంస్థలో 40 మందికి ఉద్యోగాలు వ్యాపార అభివృద్ధి సహాయకులుగా ఎంపిక

**కరీంనగర్ ఏప్రిల్ 30( నీలగిరి వార్త:**

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఏప్రిల్ 29, 2026న నిర్వహించిన గ్రాడ్ గురు ఇన్నోవేషన్స్ సంస్థ నియామక కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా మొదట గుంపు చర్చ, అనంతరం వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించారు. సంస్థకు చెందిన సీనియర్ మేనేజర్ ఆర్తి చౌదరి, మేనేజర్ వినయ్ అభ్యర్థులను పరీక్షించారు. మొత్తం 150 మంది ˇరాలకు అనుగుణంగా నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంస్థలతో కలిసి ఇలాంటి అవకాశాలను విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్, ఉప ప్రిన్సిపల్స్, శిక్షణ మరియు నియామక అధికారి, అధ్యాపక వర్గం ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

